imma™


# Andhra Prabha

## IT eyes on product development

**Date: 29-03-2008 | Edition: Hyderabad | Page: 8 | Source: Bureau | Clip size (cm): W: 14 H: 7**

**Clip: 1 of 1**


# ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌పై ఐటి చూపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

**హైదరాబాద్, మార్చి 28:** ఇంత కాలం సేవల రంగానికే పరిమితమైన సాఫ్ట్‌వేర్ రంగం ఇప్పుడిప్పుడే ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో కూడా సంస్థలు అభివృద్ధి చెందుతున్నట్లు హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్(హైసియా) అధ్యక్షుడు అనీల్ జంపాల పేర్కొన్నారు. గచ్చిబౌలీలో శుక్రవారం జరిగిన హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ వర్క్‌షాప్ 2008లో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ సంస్థలు అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ రంగం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అమెరికాకు చెందిన కంపెనీలే కాక ఎన్‌ఆర్‌ఐలు కూడా దేశానికి తిరిగి వచ్చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాబట్టే ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌కు మంచి భవిష్యత్ ఉందని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ళకు సంబంధించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై ప్రభుత్వం ప్రకటించే విధానాలు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ రంగానికి ఊపమిచ్చే విధంగా ఉంటుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో 25 కంపెనీలు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ రంగంలో చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు. వీడియో గేముల రూపకల్పన, సెల్‌ఫోన్లలో ఎస్‌ఎంఎస్‌లు, సెక్యూరిటీ, పర్యాటక రంగానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ రూపకల్పన తదితర అనేక అంశాల్లో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కృషి చేస్తుందన్నారు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కంపెనీలకు సంబంధించిన వివరాలతో త్వరలో డైరెక్టరీని సిద్ధం చేయనున్నట్లు కూడా అనీల్ తెలిపారు.